ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-4, (Oct,Nov,Dec), 2025

# ఎండ్లూరి సుధాకర్ సిద్ధాంత గ్రంథంలో జాషువా దృక్పథం విశ్లేషణ

దేవరపల్లి విశ్వనాథ్,

పరిశోధక విద్యార్థి,తెలుగు శాఖ,

యోగి వేమన,విశ్వవిద్యాలయం,Email:viswaviveka2@gmail.com

Article Received: 20/11/2025
Article Accepted: 28/12/2025
Published Online: 30/12/2025
DOI:10.53414/Sahithyatharangini.2025.24160

**స్థూల పరిచయం:** ఆధునిక సాహిత్యం ఎన్నో ప్రక్రియలకు పుట్టినిల్లు ఈ కాలంలో సాహిత్యం కొత్త పుంతలు తొక్కింది ఎన్నో రూపాలలో బహిర్గతమవుతూ ఎన్నో సమస్యల పరిష్కారానికి మార్గాలను చూపే ప్రయత్నం చేసింది అనాదిగా భారత దేశంలో కొన్ని వర్గాల వారు వివక్షతకు గురవుతూ దుర్భరమైన జీవితాన్ని గడుపుతూ వారి యొక్క మూలాలను కాపాడుకుంటూ ఇంకో ప్రక్క వారి జాతిని ఉనికిని నిలబెట్టుకుంటూ వస్తున్నారు. ఇటువంటి వారి కోసం ప్రాచీన సాహిత్యంలో చెప్పుకోదగ్గ గొంతు వినపడలేదు శివకవి యుగంలో ఆనాటి సామాన్య జనజీవన విధానం కొంతమేర చిత్రించడం ప్రారంభమైంది. తర్వాత కాలంలో సంఘంలో ఉన్న కొన్ని కట్టుబాట్లు మూడ విశ్వాసాలను ప్రతిఘటించడంలో వేమన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి లాంటి వాళ్ళు సమాజంలో ఉన్న కుటిల నీతులపైన ప్రశ్నించడం జరిగింది. ఈ విధంగా ప్రాచీన సాహిత్యంలో అక్కడక్కడ కడజాతి వారి కోసం కొంతమంది మాత్రమే ప్రశ్నించడం జరిగింది. అలా సాహిత్యంలో ప్రాశ్చాత్య ప్రభావంతో భారతదేశ సాహిత్యంలో కూడా విప్లవాత్మకమైన మార్పులు సంభవించాయి.

**ముఖ్య ఉద్దేశం:** ఆధునిక కాలంలో సాహిత్య ఉద్యమాల ప్రభావంతో సాహిత్యంలో ఇంతకు మునిపెన్నడు చోటు లేని నిమ్న కులాల ప్రస్తావన వారు సంఘంలో వివక్షతకు గురవుతున్న తీరును ఎంతోమంది ప్రశ్నించడం జరిగింది. ఆ విధంగా ప్రశ్నించిన గొంతులో గుర్రం జాషువా అగ్రస్థానంలో నిలిచారు ఆనాటి కాలంలో ఉన్న కట్టుబాట్లు మూఢనమ్మకాలు సాటి మనిషికి సాయం చేయకుండా ఎన్నో వేల రూపాయలు అనవసర పనుల కోసం ఖర్చు చేసే విధానాన్ని నిరసించాడు సంఘంలో పాతుకుపోయిన ఈ మూడవిశ్వాసాలను తన కవిత్వం ద్వారా విమర్శనాత్మక దృష్టితో ప్రశ్నించాడు అటువంటి మహోన్నతమైన వ్యక్తి పైన వచ్చిన పరిశోధన సాగించిన ఎండ్లూరి సుధాకర్ ఈ సిద్ధాంత గ్రంథంలో తన సాహిత్య దృక్పథం ఎలా ఉందో పరిశీలించడం ఇందులో ఒక ముఖ్య ఉద్దేశం.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-4, (Oct,Nov,Dec), 2025

ఎండ్లూరి సుధాకర్ సాహిత్య జీవన ప్రస్తానాన్ని మనం చూసినట్లయితే ఆయన కవిగా రచయితగా విమర్శకుడిగా సిద్ధాంతకర్తగా బహుముఖ మేధోపరమైన ఆలోచనలకు ఆకృతిగా మనకు కనిపిస్తాడు అయితే సాహిత్యం ఒక్కొక్క మనిషి మస్తిష్కంలో నుంచి ఒకే అంశం వివిధ దృక్కోణాల నుండి ఇది వ్యక్తమౌతూ ఉంటుంది సమాజంలో ఉన్న సమస్యలు తాను అనుభవిస్తున్న పరిస్థితులు ఎదుర్కొని వాటిలో ఉన్న సహింపరాని అంశాలను ఆలోచనలను సాహిత్యం ద్వారా ప్రశ్నించారు. ఎండ్లూరి సుధాకర్. ఆయన కవిత్వం ద్వారా కావచ్చు, విమర్శ ద్వారా కావచ్చు, సిద్ధాంత రచనల ద్వారా కావచ్చు, సమాజపు చైతన్యాన్ని ఆలోచన ధోరణిలను ప్రతిపాదించి ప్రతిఫలించే వాహికగా సాహిత్యాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కోణంలో ఆయన జాషువా జీవితం సాహిత్యం పైన వచ్చిన సిద్ధాంత గ్రంథాన్ని విశ్లేషణ చేయాలి

ఎండ్లూరి సుధాకర్ జాషువా జీవితాన్ని సాహిత్యాన్ని అద్భుతంగా వ్యక్తీకరించ గలిగాడు అని చెప్పవచ్చు ఆనాటి కాల సాహిత్యంలో కవులు ఊహాలోకంలో విహరిస్తూ కళ్ళ ఎదుట ఉన్న సమస్యలను తృణీకరించారు కానీ జాషువా సమాజాన్ని తన నుంచి ఎప్పుడు విడదీసి చూడలేదు ఆయన నిజ జీవితంలో ఏ విధంగా సమాజంలో వివక్షతకు గురయ్యాడు.

అదేవిధంగా తన లాగానే ఎంతోమంది వివక్షకు గురవుతున్నారు అట్టడుగు జాతి అభివృద్ధి కోసం ఆయన కవిత్వంలో ఘాడమైన తపన ఆర్ద్రత కనిపిస్తాయి. ఒక కవి సాంఘిక వాతావరణం సామాజిక ప్రతిస్పందన అతని చైతన్య స్థాయిని నిర్ణయిస్తాయి అని వారి అందరి తరపున గొంతు వినిపించిన తీరును సుధాకర్ చాలా బాగా వివరించగలిగారు.

"అందరము పుట్టు పాపులమని యహేతు కముగ భయ బీజములు నాటి కలత బెట్టి బ్రతుకు మత బోధకుల యనుగ్రహము తప్పి సంఘ బాహ్యుండ నైతి క్రైస్తవులయందు" "

మతం మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం కావాలి కానీ ఆనాటి కాలంలో మతం జాతికి మంచి కన్నా కీడే ఎక్కువగా చేసిందని జాషువా భావించాడు అయితే జాషువా మీద అప్పట్లో హిందూ క్రైస్తవ మతాల ప్రభావం ఉంది ఈ రెండు మతాల మధ్య జాషువా ఏ విధంగా సంఘర్షణకు గురయ్యాడు ఎండ్లూరి సుధాకర్ ఈ విధంగా విశదీకరించాడు. జాషువా తల్లిదండ్రులు క్రైస్తవులు కావడం వలన అతని విద్యాభ్యాసం అంతా క్రైస్తవ పాఠశాలలో చదువుకున్నాడు అయితే సమాజంలో ఉన్న లోపాలను ఎత్తు చూపడానికి కవిత్వాన్ని ఆయుధంగా మలుచుకునే

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-4, (Oct,Nov,Dec), 2025

క్రమంలో హిందూమత గ్రంథాలు పురాణాలు అవసరం వచ్చింది ఇటువంటి పరిస్థితులలో ఒక నిమ్న కులస్తుడు హిందువులకు పవిత్రమైన మత గ్రంథాలను అధ్యయనం చేస్తున్నాడని తెలుసుకొని అతని పైన విరుచుకుపడ్డారు ఇంకోవైపు ఒక క్రైస్తవుడు అందులోనూ చర్చి ఫాదర్ కుమారుడు ఇలా హిందూ గ్రంథాలను అధ్యయనం చేస్తున్నాడని క్రైస్తవ వాదుల కోపావేశానికి గురికాక తప్పలేదు అని ఆ విషయాన్ని ఎండ్లూరి సుధాకర్ ఆయన పడ్డ కష్టాన్ని ఇందులో చక్కగా వివరించడం జరిగింది. మతం విషయంలో జాషువా ఈ సంఘర్షణకు గురి అయ్యి మతం మీద ఆయనకు ఒక అవగాహన కలుగజేసింది ఆనాటి పరిస్థితుల దృష్ట్యా జాషువా మత విషయంలో ఆవేశానికి కూడా గురి అయ్యాడు అయితే ఆయన మత ద్వేషి మాత్రం కాదు హిందూ మతాన్ని తిరస్కరించలేదు అలాగే క్రైస్తవ మతాన్ని పొగడను లేదు

"మత పిచ్చి గాని వర్ణో న్నతి గాని స్వార్థ చింతనము గానీ నా కృతులందుండదు"......

అని తన కవిత్వంలోని మానవత వాదాన్ని వెలిబుచ్చి తాను ఆనాడు అనుభవించిన కష్టాల్ని తాను రచించిన ఖండకావ్యాలను గబ్బిలం, కొత్త లోకం వంటి కావ్యాలలో జాషువా చిత్రించిన తీరును ఎండ్లూరి సుధాకర్ నిశితంగా పరిశీలించి విషదపరచారు.

జాషువా రచనలలో హేతువాద భావాలు చాలా స్పష్టంగా కనిపిస్తాయి ఆనాడు సమాజంలో నెలకొని ఉన్న కట్టుబాట్లు అంటరానితనం మూఢ విశ్వాసాలు ఆచారాలు అన్నింటిని హేతువాద దృక్పథంతో ప్రశ్నించాడు జాషువా ఆనాటి కాల పరిస్థితులను అవగాహన చేసుకుని కుల రహిత సమాజం కోసం అస్పృశ్యత నివారణ కోసం నిరంతరం శ్రమించాడు. జాషువా హేతువాద దృక్పథాన్ని సాహిత్య కోణంలోనే కాకుండా తన నిజ జీవితంలో కూడా పాటించాడని ఎండ్లూరి సుధాకర్ ఈ సందర్భాన్ని మన ముందుకు తీసుకు వచ్చాడు జాషువా కూతురిని గోపరాజు రామచంద్ర రావు కొడుకుతో పెళ్లి జరిపించడం ఆయన హేతువాదానికి బలమైన సాక్ష్యంగా ఎండ్లూరి సుధాకర్ గారూ జాషువా గురించి రాయడం జరిగింది.

సృష్టికర్తవు నీవు నీ సృష్టిలోని మానవుడను నేను - ఇద్దరి మధ్య మనకు ముసుగులో గ్రుద్దులాటలు పోసగవింక హక్కు గలదయ్య ప్రశ్న సేయంగా నిన్ను

మతవాద పోకడలతో, కర్మ సిద్ధాంతాలతో మూఢ విశ్వాసాలతో సతమవుతున్న సమాజాన్ని దానితోపాటు ప్రపంచంలో ఉన్న ప్రధాన మత శాఖలు అయిన హైందవ, క్రైస్తవ, ఇస్లాం, బౌద్ధ మతాలకు చెందిన దేవుళ్లను ప్రశ్నించిన తీరు హేతువాదానికి నిలువెత్తు నిదర్శనంగా చెప్పవచ్చును.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-4, (Oct,Nov,Dec), 2025

భారతదేశంలో అనాదిగా వస్తున్న కుల వ్యవస్థ విలయతాండవం సృష్టించింది ఇది ఆనాటి ప్రజల జీవన విధానంలో అంతర్భాగంగా పరిణమించింది దీంతో ఆనాటి నిమ్న కులాల వారు అన్ని రకాలుగా కష్టాల కడలిలో మునిగిపోయారు ఇటువంటి అస్పృశ్యత బారిన పడిన అభాగ్యుల ఆక్రందనలను నిర్దిష్టమైన అక్షర రూపం సిద్ధం చేసిన అక్షర శిల్పి గుర్రం జాషువా పీడిత ప్రజల పక్షం వహించి వారి జీవితాలను కావ్యత్వ స్థాయికి తీసుకువచ్చిన మహానుభావుడు గుర్రం జాషువా

"చక్కని కవితకు కులమే ఎక్కువ తక్కువలు నిర్ణయించినచో నింకెక్కడి ధర్మం తల్లీ?"

అని కులం విషయంలో ప్రశ్నించిన తీరు ఆయన తిరుగుబాటుతనానికి ప్రతీక మనుధర్మ శాస్త్రాన్నీ పుణికి పుచ్చుకున్న వారు జాషువాను బెదిరించారు కూడా. అయినా జాషువా ఈ ప్రతికూల పరిస్థితులను వజ్ర సంకల్పుడై చేధించాడే తప్ప భయపడి వెన్ను చూపలేదు జాషువా చిన్నతనంలో కులం అతని అభివృద్ధికి అడ్డుపడితే వీటన్నింటిని అధిగమించి పెద్దయ్యాక తను కవిత అనే ఖడ్గం పూని సమాజపు అమానుష పోకడల్ని ప్రశ్నించాడు ప్రపంచంలో లాగానే భారత దేశంలో కూడా వివిధ మతాలతో పాటు విభిన్న కులాల వారు కూడా ఉన్నారు. వీరు అధిక కులస్తులని నిమ్న జాతుల వారు అని అంటరాని వారని సంకుచిత భావాలతో వీరిని అన్ని రంగాలలో కూడా చిన్న చూపు చూసి దుర్భరమైన జీవితాన్ని గడిపే వారిలాగా చేశారు వీరి జీవన విధానంలో ఎటువంటి అవకాశాలు గాని లేవు కుటుంబం పోషించుకోవడమే పెద్ద సవాలుగా మారింది దీంతో సంఘంలో కూడా గౌరవ స్థానం కూడా ఉండేది కాదు వీరికి సరైన మౌలిక వసతులు కానీ అభివృద్ధికి నోచుకునే వనరులు కానీ లేవు దీంతో శారీరక కష్టాన్ని నమ్ముకుని కులవృత్తులు చేసుకుంటూ విద్యకు నాగరికతకు దూరమైపోయారు.

"నిమ్న జాతుల కన్నీటి నీరదములు పిడుగులై దేశమును గాల్చివేయు ననుచు రాట్నమును, దుడ్డుగఱ్ఱ గరాన బూని 39 దెసల దోతెంచె గుజరాతు ముసలి సెట్టి"

స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా మహాత్మా గాంధీ హరిజన ఉద్యమాన్ని చేపట్టి సంఘంలో వెనుకబడుతనాన్ని అస్పృశ్యులుగా పిలవబడుతున్న వారి పక్షం వహించి వారిని సంఘంలో భాగమవడానికి ప్రయత్నించాడు ఈ ప్రభావం గుర్రం జాషువా మీద కూడా చూపింది. ఒక ఖచ్చితమైన సంకల్పంతో అణగారిన కడజాతి అభ్యున్నత కోసం గబ్బిలం

వికృత చేష్టలకు తాను ఒక్కడే మేరు పర్వతమై నిలచి ఆ సంఘ దురాచారాలను కూకటి వేళ్ళతో సహా పెకిలించి వేయడానికి తన ఊపిరి ఉన్నంతవరకు పోరాటం సలిపిన యోధుడు గుర్రం జాషువా ఆయన సాహిత్యం

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-4, (Oct,Nov,Dec), 2025

పైన చూపిన దృక్పథాన్ని వివిధ కోణాలు నుండి పరిశోధించి ఎన్నో విషయాలు ఈ గ్రంథం ద్వారా ఎండ్లూరి సుధాకర్ ఆయన సాహిత్యంలో ప్రతిపలించే ఎన్నో విషయాలు నేటి సమాజానికి అవసరం అవుతున్నాయి.

"నిమ్న జాతుల కన్నీటి నీరదములు పిడుగులై దేశమును గాల్చివేయు ననుచు రాట్నమును, దుడ్డుగఱ్ఱ గరాన బూని దెసల దోతెంచె గుజరాతు ముసలి సెట్టి"

ప్రపంచంలో ఏ దేశంలో అయినా ప్రజలు జీవన విధానంలో వ్యత్యాసాలు లేకుండా సంఘంలో అందరూ సమానంగా భాగమైనప్పుడు ఆ దేశం అన్ని విధాలుగా ముందంజలో ఉంటుంది అలా కాకుండా సాంఘిక దురాచారాలు మూఢనమ్మకాలు అంటరానితనం ఇలా ఎన్నో కుసంస్కారాలు సమాజంలో ప్రబలినప్పుడు ఆ దేశం పురోగాభివృద్ధి సాధించలేదు. ఆ దేశంలో ఉన్న ప్రజలు కొన్ని వర్గాలుగా చీలిపోయి వారిలో వారికే అంతఃకలహాలు ప్రారంభమై ఏనాటికైనా ఆదేశం వెనుకబాటు తరణానికి కారణం అవుతుంది అలా కాకుండా ఉండాలంటే సమాజంలో ఉన్న ప్రజలందరూ ఒకరికి ఒకరు సహకరించుకొని దేశ అభివృద్ధిలో భాగమైనప్పుడు మాత్రమే ఆ దేశం అన్ని విధాలుగా ముందుకు నడుస్తుంది అని హెచ్చరించిన జాషువా దృక్పథాన్ని స్పష్టంగా తెలియజేశాడు ఎండ్లూరి సుధాకర్.

"తల్లి దండ్రిలేని బిడ్డల జూచి కన్నీరు దానంబు చేయు నేత్రములునావి జంతుకోటికి గల్గుస్వామి భక్తిని మెచ్చి తృప్తి నందెడు నవ్యదృష్టి నాది సకల కార్మిక సమాజముల జీవిత కథా నకము లాలించు కర్ణములు నావి కఠిన చిత్తుల దురాగతములు ఖండించి కనికార మొలికించు కలము నాది"

**ముగింపు:**జాషువా సాహిత్యంలో సమాజాన్ని ఎంత ఘాటుగా విమర్శిస్తాడో అంత కన్నా సున్నితంగా సమాజంలో ఉన్న పేద ప్రజలపై రెట్టింపు ప్రేమను కురిపిస్తాడు. జాషువాలో మానవతావాధ ఛాయలు చాలా స్పష్టంగా గోచరిస్తాయి జాషువా సాహిత్యంలో సృజించిన పీడిత ప్రజల కన్నీటిని ఆవేదనలను వ్యక్తీకరించాలంటే అటువంటి బాధను కూడా అనుభవించి ఉండాలి ఆ బాధలన్నింటినీ జాషువా ప్రత్యక్షంగా అనుభవించాడు అందుకే తన కవిత్వంలో పీడిత ప్రజల కష్టాలను సృజించగలిగాడు జాషువా అనాధ పిల్లలకు చూసినప్పుడు తన హృదయం ఎలా ద్రవించిపోతుందో తెలియజేశాడు అంతేకాకుండా తాను చూసిన విన్న అన్ని విషయాలను సహృదయంతో స్వీకరించి వాటిని సమాజంలో అటువంటి బాధలు పడుతున్న వారి పక్షం వహించి కవిత్వాన్ని సృజించిన తీరు అమోఘం మానవజాతి సమానంగా జీవించాలని జాషువా తన కవిత్వం ద్వారా ఆశించాడు. ఆయన కవిత్వం విప్లవ భావాల ధోరణికి సన్నిహితంగా ఉంది ఆయన కవిత్వం నూతన వ్యవస్థ కోసం సమస్త సమాజ స్థాపన కోసం కొత్త సాంఘిక వ్యవస్థ కోసం ఎంతగానో తపించి కవిత్వాన్ని సృజించాడు రానున్న రోజుల్లో ఇంకా

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-4, (Oct,Nov,Dec), 2025

మెరుగైన సమాజం రావాలని కోరుకున్న ఆశయాల సాధనకు కృషిచేసి మానవులందరూ సమాన స్థాయికి చేరుకున్నప్పుడే జాషువాకు మనవి ఇచ్చే నిజమైన గౌరవంగా భావించి ఆయన మార్గంలోని నడిచిన ఎండ్లూరి సుధాకర్ కవిత్వాన్ని సృజించిన తీరు నేటి కాలానికి ఎంతో ప్రామాణికమైనది.

**ఆధార గ్రంథాలు**

ఆధునిక సాహిత్య ప్రక్రియలు ధోరణులు. తెలుగు అకాడమీ, ప్రచురణ సంవత్సరం.
ఎండ్లూరి సుధాకర్. *జాషువా సాహిత్యం: దృక్పథం–పరిణామం.* ప్రచురణకర్త, ప్రచురణ సంవత్సరం.
ఎండ్లూరి సుధాకర్. *జాషువా – నా కథ.* ప్రచురణకర్త, ప్రచురణ సంవత్సరం.